WANTED REPORTERS
నవతరం తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramteluguddaily@gmail.com

నవతరం

హైదరాబాద్ సంపుటి : 9 సంచిక : 221 ఆదివారం, ఆగస్టు 09, 2026, పేజీలు - 4 వెల: 5/-

## చైనా ఆగడాలకు చెక్ భారత్‌లోకి జపాన్

# ఎఫ్2 యుద్ధ విమానాలు



**న్యూ ఢిల్లీ :** ఇండో- పసిఫిక్ ప్రాంతంలో చైనా ఆధిపత్యం, విస్తరణ వాదానికి చెక్ పడనుందా అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. ఒకప్పుడు కేవలం వ్యాపారం, పరిశ్రమలు, పెట్టుబడులకే పరిమితమైన భారత్- జపాన్ మైత్రి ఇప్పుడు బలమైన రక్షణ బంధంగా ఎదుగుతోంది. ఆసియా ప్రాంతంలో మన పొరుగున్న ఉన్న చైనా దూకుడు, ఇండో పసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో దిల్లీ- టోక్యో రక్షణ సహకారం మరింత వేగంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో జపాన్ తొలిసారిగా తన అత్యంత శక్తిమంతమైన ఫ్2 యుద్ధ విమానాల్ని భారత్‌కు పంపి, ఇక్కడ మన సైన్యంతో కలిసి సంయుక్త సైనిక విన్యాసాల్లో పాల్గొనాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. జపాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాల్ని ఉటంకిస్తూ ఈ మేరకు అక్కడి పత్రిక 'ది అసహి షింబున్' ఓ కథనంలో వెల్లడించింది. ఈ ప్రతిపాదన అమలైతే ఇరు దేశాల బంధంలో ఇదొక సరికొత్త చరిత్ర కానుంది. ఇదే అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.వాస్తవానికి భారత్, జపాన్ రెండూ వేర్వేరు భౌగోళిక ప్రాంతాల్లో చైనాను ఎదుర్కొంటున్నాయి. భారత్‌కేమో చైనాతో సరిహద్దు వివాదం ఉంది. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి చైనా సైనిక మోహరింపులు, మౌలిక వసతుల అభివృద్ధి, టిబెట్ ప్రాంతంలో పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలు భారత్‌కు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇంకా దక్షిణాసియా, హిందూ మహాసముద్ర ప్రాంతాల్లో చైనా ప్రభావం పెరగడం కూడా భారత్‌కు వ్యూహాత్మక సవాలుగా మారింది.జపాన్ పరిస్థితి దీనికి భిన్నంగా ఏం లేదు. సెంకాకు దీవుల చుట్టూ చైనా కార్యకలాపాలు, జపాన్‌కు సమీప ప్రాంతాల్లో చైనా వైమానిక కదలికలు, తైవాన్ అంశం, పశ్చిమ పసిఫిక్‌లో చైనా నౌకాదళ కార్యకలాపాలు టోక్యోను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ విధంగా ఇద్దరికీ ఒకే రకమైన భద్రతా సవాళ్లు ఉండటంతో చైనాకు చెక్ పెట్టడం లేదా స్పష్టమైన హెచ్చరిక పంపేందుకే జపాన్ తన యుద్ధ విమానాల్ని భారత్‌కు పంపే ఆలోచన చేస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఫ్2 యుద్ధ విమానాల మోహరింపు వెనుక ఒక ముఖ్యమైన వ్యూహాత్మక ఎత్తుగడ కూడా ఉందని కూడా ఆ పత్రిక కథనం పేర్కొంది. ఈ భద్రతా సవాళ్లే ఇరు దేశాల్ని మరింత దగ్గర చేస్తున్నట్లు తెలుస్తోంది.

## సాగునీటి ప్రాజెక్టులకు

# రూ.5 వేల కోట్ల నిధులు



**హైదరాబాద్, ఆగస్టు 8 :** సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. (శనివారం) సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తా మని పేర్కొన్నారు. 2.40 లక్షల ఎకరా ల ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవా గుతో 15 వేల ఎకరాల చివరి ఆయ కట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

## ఆటో కార్మికుల కుటుంబాలకు

# రామన్న భరోసా



**హైదరాబాద్,** ఆటో కార్మికులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. రోజంతా ఆటో నడుపుతూ కుటుంబాలను పోషించే వేలాది మంది ఆటో కార్మికులకు ప్రమాదం జరిగితే వారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్న పరిస్థితిని గుర్తించి, సిరిసిల్ల జిల్లాలోని ఆటో కార్మికులందరికీ తన సొంత ఖర్చుతో ప్రమాద బీమా చేయించారు.బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు బొమ్మనవేని రాజు సుమారు నాలుగు నెలల క్రితం జరిగిన ఆటో ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తిని కోల్పోయిన ఆ కుటుంబానికి తీవ్ర విషాదం నెలకొంది.కానీ రామన్న ముందుగానే చేయించిన ప్రమాద బీమా కారణంగా రాజు కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం అందింది. రాజు కుటుంబం రోడ్డున పడకుండా రామన్న ముందుచూపు అండగా నిలిచింది.ఈ సందర్భంగా ఆటో కార్మికులు రామన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ కోసం సొంత ఖర్చుతో ప్రమాద బీమా చేయించి, ప్రమాదం జరిగిన కుటుంబా నికి అండగా నిలిచిన కేటీఆర్ మానవత్వాన్ని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు బొల్లి రామ్మోహన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి-శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మణరావు, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచులు కొండ రమేష్, అందె సుభాష్, ఎలగందుల నరసింహులు తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి ఆర్థికసాయం చేయాలని నిర్ణయం



**హైదరాబాద్:** మాజీ సీఎం కేసీఆర్ ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేటకు వెళ్లనున్నారు. దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామం నల్లబెల్లికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించనున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వనున్నారు. పెద్ది సుదర్శన్ కుటుంబానికి రూ.2.25 కోట్ల ఆర్థికసాయం : పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలవాలని నిర్ణయం తీసుకుంది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆయన కుటుంబానికి పార్టీ తరపున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం చేయనున్నారు. ఈ మేరకు పార్టీ సీనియర్లు, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించి కేసీఆర్ ఈ మేరకు నిర్ణయించారు. సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో రూ.కోటి చొప్పున, ఆ యన తల్లి అమృతమ్మ బాగోగుల కోసం మ రో రూ.25 లక్షలు, మొత్తంగా రూ.2.25 కోట్లు ఇవ్వాలని, ఈ మొత్తాన్ని బ్యాంకులో జమ చేయాలని నిర్ణయించారు.

## హైదరాబాద్ అంటే కేవలం

# హైటెక్ సిటీ మాత్రమే కాదు..!



**హైదరాబాద్ :** తెలంగాణ రాబడిలో సింహభాగం అందిస్తున్న హైదరాబాద్ నగరం అభివృద్ధి విషయంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ జి. కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాదాయంలో ఏకంగా 70 శాతం సమకూరుస్తున్న నగరానికి, అందులో 5 శాతం నిధులు కూడా ఖర్చు చేయడం లేదని ఆయన ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై, గత బీఆర్ఎస్ పాలనపై ఘాటు విమర్శలు చేశారు.పాత నగర ప్రాంతాలను పట్టించుకోరా?.. కిషన్ రెడ్డి ప్రశ్నాస్త్రాలుహైదరాబాద్ అభివృద్ధి పేరుతో కేవలం ఐటీ కారిడార్లకే ప్రాధాన్యం ఇస్తూ మిగిలిన ప్రాంతాలను విస్మరిస్తున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు..ఐటీ హబ్‌పైనే ప్రేమ: గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కూడా హైటెక్ సిటీ, కొండాపూర్, మాదాపూర్ వంటి ఐటీ ప్రాంతాల అభివృద్ధిపైనే శ్రద్ధ చూపుతున్నాయని విమర్శించారు.అసలైన హైదరాబాద్ నిర్లక్ష్యం: అసలైన పాత హైదరాబాద్ నియోజకవర్గాలైన సనత్‌నగర్, సికింద్రాబాద్, ముషీరాబాద్, అంబర్‌పేట్, ఖైరతాబాద్ వంటి ప్రాంతాలను పాలకులు పూర్తిగా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.జీహెచ్‌ఎంసీ జీతాలకు తిప్పలు: నగర మౌలిక వసతులను పర్యవేక్షించాల్సిన జీహెచ్‌ఎంసీ జలమండలి ) తీవ్ర ఆర్థిక లోటులో కూరుకుపోయాయని, చివరకు ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని స్థితికి చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి!పురపాలక శాఖ బాధ్యతలను కూడా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఒక విజ్ఞప్తి చేశారు..హైదరాబాద్ సంపాదిస్తున్న రాబడిని అంతా ఇక్కడే కాకుండా వేరే చోట్లకు తరలిస్తున్నారు. అందుకే హైదరాబాద్ నగరం ద్వారా వచ్చే మొత్తం రాబడిలో కనీసం 50 శాతం నిధులను ఇక్కడి మౌలిక వసతులు, పాత నగర ప్రాంతాల అభివృద్ధికి పునఃకేటాయించాలి.. --- జి. కిషన్ రెడ్డి (కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ)నగరంలో వర్షాలు పడినప్పుడు మురుగునీటి వ్యవస్థ, రోడ్ల దుస్థితి దారుణంగా మారుతోందని, వెంటనే ప్రభుత్వం బడ్జెట్‌లో నగరానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ప్రజలను ఇబ్బంది

# పెడితే ఊరుకోం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష వైఎస్సార్సీపీ శ్రేణులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. పార్టీ యూనిట్ ఇన్‌చార్జ్‌ల శిక్షణా కార్యక్రమంలో శని వారం (ఆగస్టు 8, 2026) పాల్గొన్న ఆయన, ఇటీవల డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాలపై వైఎస్సా ర్సీపీ చేస్తున్న నిరసనలపై ఘాటుగా స్పందిం చారు.ప్రజాస్వామ్యంలో శాంతియు తంగా నిరసనలు తెలిపే హక్కు ఎవరికైనా ఉంటుందని, కానీ రాజకీయ లబ్ధి కోసం బస్టాండ్‌లు, రహదారుల వెంట ధర్నాలు చేస్తూ సాధారణ ప్రజలను ఇబ్బంది పెడితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.ఆ నిరసనల్లో ఒక్క డీఎస్సీ అభ్యర్థి అయినా ఉన్నారా?ఉపాధ్యాయ నియామకాలపై వైఎస్సార్సీపీ ఆడుతున్న నాటకా లకు డీఎస్సీ అభ్యర్థులకు ఏమాత్రం సంబంధం లేదని సీఎం ఎద్దేవా చేశారు.రాజకీయ కుట్రలు: వైఎస్సార్సీపీ చేపడుతున్న ధర్నాల్లో ఒక్క నిజమైన డీఎస్సీ అభ్యర్థి కూడా లేరని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు.టీచర్ల ఆత్మగౌరవ ర్యాలీ: కష్టపడి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యా యులు తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి కర్నూలులో స్వచ్ఛందంగా భారీ ర్యాలీ నిర్వహించారని గుర్తుచేశారు. కార్యకర్తలకు దిశానిర్దేశం: పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకుంటూ, ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ 'మొహబ్బత్ కీ దుకాణ్'

# అసలు రంగు ఇదే



**హైదరాబాద్, ఆగస్టు 08:** సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగ యువతపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం తీవ్ర బాధాకరమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాహుల్ గాంధీ ఢిల్లీలో 'మొహబ్బత్ కీ దుకాణ్' అని గొప్పలు చెప్తూ, తెలంగాణలో మాత్రం ఉపాధి కోరిన యువతపై లాఠీలు ఝుళిపిస్తున్నారని విమర్శించారు.హైడ్రా )లో కేవలం 150 ఖాళీల కోసం వేలాది మంది యువత తరలిరావడం రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ తీవ్రతకు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి సాక్ష్యమని రామచందర్ రావు అన్నారు. అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్, నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి, స్వయం ఉపాధికి రూ.10 లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని గుర్తు చేశారు. అయితే రెండేళ్లు గడిచినా ఒక్క హామీనీ నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు.హామీలను నమ్మి ఓటేసిన యువతను రోడ్లపాలేసి, కనీసం ఆశతో వచ్చిన వారిపై పోలీసులతో దౌర్జన్యం చేయించడం అన్యాయమని రామచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ యువత ఆకాంక్షలపై అధికారంలోకి వచ్చారో, అదే యువత భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టివేసిందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం వచ్చిన అభ్యర్థులపై పోలీసుల ప్రయోగంపై కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు, యువతకు సమాధానం చెప్పాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌కు

# భారీ స్పందన



**హైదరాబాద్, ఆగస్టు 8 :**

ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌కులబ్ధిదారుల నుంచి భారీ స్పందన వచ్చింది. 7,340 ఇళ్లకు 35,125 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులకు ఆగస్టు 10వ తేదీ వరకు మాత్రమే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ గడువు విధించింది. ఆగస్టు 20వ తేదీ తర్వాత లాటరీ ద్వారా ఇళ్లను కేటాయించనుంది. మార్కెట్‌లో రూ.30 నుంచి రూ.58 లక్షల విలువైన ఫ్లాట్లను కేవలం రూ.6 లక్షలకే కాంగ్రెస్ సర్కార్ అందజేయనుంది.లబ్ధిదారులకు ఇళ్లు రాకపోతే రూ.10 వేల డిపాజిట్‌ను పూర్తిగా తెలంగాణ ప్రభుత్వం తిరిగి చెల్లించనుంది. కుల, ఆదాయ సర్టిఫికెట్లు లేకుండానే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. ఈ ఏడాదిలోగా టవర్స్ నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయనుంది. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో 7,340 ఫ్లాట్ల నిర్మాణం చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# భారీ వర్షాన్ని లెక్కచేయకుండా పలాసలో మూడో రోజూ కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

**- CBI విచారణ అంటే వెన్నులో వణుకెందుకు?। విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు। డీఎస్సీ అక్రమాలకు లోకేష్ దే నైతిక బాధ్యత**

**- లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి। ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి బాబు। ఉద్యోగాలు కావాలంటే జగనన్న సీఎం కావాలి**







**పలాస, ఆగస్టు 8:** విద్యార్థుల భవిష్యత్తు, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పలాస నియోజకవర్గంలో శనివారం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడవ రోజు కొనసాగాయి. రాష్ట్ర మాజీమంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు గారి సతీమణి శ్రీమతి సీదిరి శ్రీదేవి గారి నేతృత్వంలో కాశీబుగ్గ జీఎంఈ కాలనీలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం ప్రగతి భవన్ వద్ద సుమారు 200 మంది ఈ దీక్ష శిబిరంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం భారీ వర్షం పడుతున్నప్పటికీ రిలే నిరాహార దీక్ష శిబిరం నుంచి ఎవరూ బయటకు వెళ్లకుండా సాయంత్రం వరకు దీక్షను కొనసాగించారు. ఈ దీక్షలకు సంఘీభావం ప్రకటించేందుకు ప్రజా సంఘాలు, వైఎస్ఆర్సిపి క్యాడర్ భారీగా తరలివచ్చారు.వైఎస్ఆర్సిపి పలాస నియోజకవర్గ రాజకీయ పరిశీలకులు ఎన్ని ధనుంజయ రావు మాట్లాడుతూ, ఏ తప్పు చేయకుంటే జదీ× అంటే వెన్నులో ఎందుకు వణుకు పుడుతుందని, డీఎస్సీలో జరిగిన అవకతవకలపై జదీ× విచారణ చేపట్టాలని వైయస్సార్ సీపీ డిమాండ్ చేస్తుంటే ఎందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భయపడుతున్నారని ప్రశ్నించారు. డీఎస్సీ నియామకాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, స్పోర్ట్స్ కోటా పేరుతో అర్హులైన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన మండిపడ్డారు. వైఎస్ఆర్సిపి జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మడియ రామకృష్ణ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక జీవోలతో డీఎస్సీలో అక్రమాలను ప్రోత్సహించిందని, అర్హులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక చంద్రబాబు చేసిన మొదటి సంతకానికి ఇదేనా విలువ అని ప్రశ్నించారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపకుంటే నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ పై ఢిల్లీలోని జంతర్ మంథర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమం తరహాలో రాష్ట్రంలో మహా ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ముందు, అధికారం చేజిక్కించుకున్న తరువాత ఇచ్చిన హామీలు ఏమయ్యాయి చంద్రబాబు అని మడియా రామకృష్ణ ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు రాష్ట్రంలో ఉన్న 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్నారని, ఉద్యోగాలు ఇవ్వకపోతే నెలకు రూ. 3000 ఇస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత చంద్రబాబు ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వలేదని, రూ. మూడు వేలు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని ఆయన విమర్శించారు. వైయస్సార్సీపి ప్రభుత్వం హయాంలో సచివాలయాల నిర్వహణకు లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించారని ఆయన గుర్తు చేశారు. నాడు- నేడు కార్యక్రమాన్ని పెట్టి రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారని, ఈరోజు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా తయారు చేశారని, ఎంత పెద్ద మంత్రి పదవి ఇస్తే డీఎస్సీ పరీక్షలు సరిగా నిర్వహించడం చేత కాలేదన్నారు. పచ్చ వర్గీయుల కోసమే రెండు శాతం స్పోర్ట్స్ కోటా నుంచి నాలుగు శాతానికి పెంచారని అన్నారు. డీఎస్సీ ఉద్యోగస్తులందరి వద్ద రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు తీసుకొని ఉద్యోగాలు అమ్ముకున్నారని ఆయన ఆరోపించారు. లోకేష్ విద్యా శాఖ మంత్రిగా ఉండే అర్హత లేదని, వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ రిలే నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలియజేస్తూ.. వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, జిల్లా ఉపాధ్యక్షులు పైల చిట్టిబాబు, పలాస రూరల్ మండలం ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయి కృష్ణ యాదవ్, జడ్పీ వైస్ చైర్పర్సన్ ప్రతినిధి పాలిన శ్రీనివాస్, వైయస్సార్సీపి పలాస నియోజకవర్గ మహిళా కమిటీ అధ్యక్షురాలు సుజాత పండా, వైఎస్ఆర్సిపి పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, వైఎస్ఆర్సిపి యువజన నాయకులు బత్తిన లక్ష్మణ్ తదితరులు ప్రసంగించారు. ఈ రిలే నిరాహార దీక్షలో వజ్రపు కొత్తూరు ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, వైఎస్ఆర్సిపి సీనియర్ నేత పి. గురయ్య నాయుడు, వైయస్సార్ సిపి వజ్రపు కొత్తూరు మండల శాఖ అధ్యక్షులు తిర్రి రాజారావు, మహిళా నేతలు ఉషారాణి, లక్ష్మి, ఈరోతు హేమంత్, దువ్వాడ మధుకేశ్వరావు, పి. బాలరాజు, కె. గోపి యాదవ్, తిరునగరి మల్లేశ్వరరావు, మజ్జి హేమరాజు, నర్తు వెంకటరమణ, బోర చంద్రకళ, దున్న హరికృష్ణ, బత్తిన తేజ, బత్తిన వెంకట్, బమ్మిడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నా భర్తను చంపించు.. లేదంటే నేను చస్తా


**- ప్రియుడికి భార్య మెసేజ్‌లు**

**హైదరాబాద్, నవతరం:** పెళ్లాడిన భర్తను నూరేళ్ల ఆయుష్షుతో చూడాల్సిన భార్యే, అతడి ప్రాణాలు తీసేందుకు కసితీరా కుట్ర పన్నిన దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భర్తను రోడ్డు ప్రమాదంలో హత్య చేయించాలంటూ ఆమె తన ప్రియుడికి పంపిన వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ మెసేజ్‌లు చూసి పోలీసులు సైతం విస్తుపోయారు. ఈ షాకింగ్ ఉదంతానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన గాదె రాజేశ్వరరావు, ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సాయిప్రభాత్‌నగర్‌లో కిరాయి ఇంట్లో ఉంటూ... ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి 2016లో సూర్యాపేట జిల్లా మోతె మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన యువతి భవానితో వివాహం కాగా, వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత నెల 27న మధ్యాహ్నం భోజనం నిమిత్తం రాజేశ్వరరావు ఇంటికి వెళ్లగా.. అక్కడ భార్య భవాని మరో వ్యక్తితో సన్నిహితంగా ఉండటాన్ని ప్రత్యక్షంగా గమనించాడు.దీంతో ఆమె ప్రవర్తనపై తీవ్ర అనుమానం కలిగిన బాధితుడు, గత నెల 28న చిలుకోడులో పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టించాలని నిర్ణయించుకున్నాడు. ఆ మేరకు చిలుకోడు పక్కనే ఉన్న సంకేస (తాళ్లసంకేస) గ్రామంలో ఉంటున్న తన అన్న గాదె శ్రీనివాస్‌ను పిలుచుకొచ్చేందుకు వెళ్తుండగా.. భార్యతో చనువుగా ఉన్న వ్యక్తి తన వెనుకనే బైక్‌పై వస్తున్నట్లు గమనించాడు. అతన్ని పట్టుకునేందుకు ప్రయత్నించగా ఆ వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు.ఆ తర్వాత చిలుకోడు చేరుకున్న రాజేశ్వరరావు తన భార్య భవాని సెల్‌ఫోన్‌ను పరిశీలించగా గుండెల్ని పిండేసే నిజాలు బయటపడ్డాయి. తన భర్తను అడ్డు తొలగించుకునేందుకు భవాని.. కొరియర్ బాయ్‌గా పనిచేస్తున్న తన ప్రియుడు పురిమెట్ల సైదులుతో కలిసి భారీ కుట్ర పన్నినట్లు చాటింగ్ ద్వారా తేలింది. "ఇంట్లో చంపొద్దు.. బయట ఎవరితోనైనా యాక్సిడెంట్ చేయించి చంపించు, లేదంటే నేను చనిపోతాను" అంటూ ఆమె తన ప్రియుడికి పంపిన వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ మెసేజ్‌ల నకలు ప్రతులను బాధితుడు సేకరించాడు.వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే కక్షతో తనను హత్య చేసేందుకు ప్లాన్ వేసిన భార్య భవాని, ఆమె ప్రియుడు పురిమెట్ల సైదులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజేశ్వరరావు ఈ నెల 1న డోర్నకల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, తదుపరి విచారణ నిమిత్తం కేసును ఖమ్మం గ్రామీణ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. బాధితుడు గురువారం ఖమ్మం గ్రామీణ ఠాణాలో మరోమారు ఫిర్యాదు చేయగా, ఈ ఉదంతంపై పూర్తిస్థాయిలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని గ్రామీణ సీఐ ముష్కరాజు తెలిపారు.

# మనం గుడ్ ఇండియన్స్...!! కాదు....!! ఎందుకంటే

1) మాతృదేవోభవ , పితృదేవోభవ
అని చెప్పిన దేశం భారత దేశం.
కానీ దానిని ఆచరించేది
ఆస్ట్రేలియా.పిల్లలు తల్లిదండ్రులను
గౌరవించడంలో మొదటి స్థానం
అస్ట్రేలియాది
2) ఆచార్య..(గురు) దేవోభవ
అని చెప్పినదేశం భారతదేశం.
కానీ దానిని ఆచరించేది చైనా.
గురువులను గౌరవించడంలో చైనా
మొదటి స్థానంలో ఉంది
3) యత్ర నార్యంతు పూజ్యతే
అని చెప్పిన దేశం భారతదేశం.
కానీ ఆచరించేది నార్వే. మహిళలకు
భద్రత మరియు గౌరవం ఇవ్వడంలో
నార్వేది మొదటిస్థానం
4)పెద్దలను...వృద్ధులను
గౌరవించమని
చెప్పిన దేశం భారత దేశం. కానీ
ఆచరించేది ఐస్ ల్యాండ్. మొదటి
స్థానం ఐస్ ల్యాండ్ ది
5) సత్యమేవజయతే
అని చెప్పిన దేశం భారత్ దేశం.
కానీ దానిని ఆచరిస్తున్నది యూకే.
నిజాయితీ మొదటి స్థానం
యునైటెడ్ కింగ్ డం ది
6) కష్టేఫలి, కృషితో నాస్తి దుర్భిక్షం
అని చెప్పిన దేశం భారత దేశం.
కానీ ఆచరిస్తున్నది దక్షిణ కొరియా.
హార్డ్ వర్క్ లో మొదటి స్థానం సౌత్
కొరియా దే
7) ప్రపంచానికి
శాంతి సందేశం
అందించిన దేశం భారతదేశం.
కానీ ఆచరిస్తున్నది నార్వే.ప్రశాంతత
లో మొదటి స్థానం నార్వే దే
8) భగవద్గీత
తో కర్తవ్యాన్ని బోధించిన దేశం
భారత దేశం. కానీ ఆచరిస్తున్నది
జపాన్. కర్తవ్య నిర్వహణలో...
అంకితభావంలో .. మొదటి స్థానం
జపాన్ దే
9) ఎన్నో
నీతి నియమాలను
నిర్దేశించిన దేశం భారత దేశం.
కానీ ఆచరిస్తున్నది సింగపూర్.
క్రమ శిక్షణ లో మొదటి స్థానం
సింగపూర్ దే
10) విద్య ను, జ్ఞానాన్ని ప్రవచించిన
దేశం భారత దేశం
కానీ నిలబెట్టుకున్నది ఫిన్లాండ్.
విద్య, విలువలు లో మొదటి
స్థానం ఫిన్ ల్యాండ్ దే
పై విషయాలలో స్వల్ప తేడాలతో
టాప్ ట్వంటీ లో ఉన్న దేశాలు
ఇవి..
నార్వే, ఐస్ ల్యాండ్, డెన్మార్క్,
స్వీడన్, ఫిన్ ల్యాండ్, జపాన్,
యూకే, చైనా, స్విట్జర్లాండ్,
న్యూజిలాండ్, సింగపూర్, దక్షిణ
కొరియా, నెదర్లాండ్స్, యూఏఈ,
ఆస్ట్రేలియా
చెప్పడం కాదు.
చేసి చూపిస్తేనే విలువుంటుంది.
లేకపోతె చెప్పేవి శ్రీరంగనీతులు
మాత్రమే అవుతాయి.
పై విషయాలన్నింటిలో భారతదేశం
స్థానం అట్టడుగున ఉంది
ఎదుటివాడికి చెప్పేటందుకె నీతులు
ఉన్నాయ్
అనే విధానం లో భారతదేశం
మొదటి స్థానం లో ఉంది..
చెప్పటం మానేసి ఆచరించే రోజు
త్వరలో వస్తుందని ఆశిద్దాం.
ఇరవై నాలుగు గంటలు...
మూడు వందల అరవై అయిదు
రోజులు...
నీతి పాఠాలు వల్లిస్తూ...
పబ్బం గడుపుకునే
నీతి బీరకాయల లాంటి...
రాజకీయ నాయకులను...
త్యజించిన నాడే...
దేశానికి విముక్తి...

# వృద్ధులంటే ఎవరు..?




రెక్కలు విరిగిన పక్షులు కాదురా ---
ఎగరడం నేర్పిన ఆకాశాలురా...
వాడి రాలిన పూలు కాదురా ---
పరిమళాలు పంచే వసంతాలురా...
పండిన పండ్లు కాదురా ---
తరతరాలకు తీపినిచ్చే ఫలవృక్షాలురా...
తెగిన గాలిపటాలు కాదురా ---
హోరుగాలుల్లో గరుత్మంతుల్లా ఎగరడం
నేర్పిన అనుభవాల రెక్కలురా...
బూజుపట్టిన బృహద్గ్రంథాలు కాదురా ---
నడిచే విజ్ఞాన సర్వస్వాలురా...
వారు ఎండిన ఎడారులు కాదురా ---
ప్రవహించే అనుభవ జ్ఞానగంగలురా...
నిన్నటి గురువులు కాదురా...
నేటి రేపటి తరాలకు..
అనుభవాల ఆశల దారిదీపాలురా..
స్ఫూర్తి నింపే జీవన మహర్షులురా..."
ఆరని ఆశాజ్యోతులురా...
చీకటి దారుల్లో వెలిగే ధృవతారలురా...
అన్నీ ఉన్నా అనాథలురా...
నీడలేని వృక్షాల్లా
నిలిచే కన్నీటి గాథలురా...
ఆశ్రమం ఆదరణనిస్తుందిరా...
ఆత్మీయత ఇంటి ముంగిట విరిసే
మమతానురాగాల మల్లెపందిరిరా...
వృద్ధులు వ్యర్థులు కారు సమర్థులురా...
మన బంగారు భవిష్యత్తుకు బాటలురా...
వృద్ధులను గౌరవించే ఇల్లే ఇంద్రభవనంరా
ఆనందాల హరివిల్లురా...
వినోదాల విరిజల్లురా...



**రచన:**
**కవి రత్న**
**సాహిత్యజీర**
**సహస్ర కవి భూషణ్**
**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**

# గిరిజనుల అభివృద్ధి, సంస్కృతికి అద్దం పట్టేలా ప్రదర్శన స్టాళ్లు

**- గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**- గిరిజన సంప్రదాయాలు, జీవన విధానం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా ఏర్పాట్లు**







**పార్వతీపురం, ఆగస్టు 8:** గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానంతో పాటు వారి అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పార్వతీపురంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల ప్రదర్శన స్టాళ్లను రాష్ట్ర వ్యవసాయ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలిసి ప్రత్యేకంగా సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు వివిధ శాఖల స్టాళ్లను ఆసక్తిగా పరిశీలించి, గిరిజన ప్రాంతాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల ఆర్థిక, సామాజిక అభివృద్ధితో పాటు వ్యవసాయం, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, వైద్య ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సౌకర్యాలను పరిశీలించారు.గిరిజన సంస్కృతి ప్రత్యేక ఆకర్షణగిరిజనుల సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, జీవన విధానం, వారు వినియోగించే సంప్రదాయ వస్తువులతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఐటిడిఏ పరిధిలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శనను మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ చేపడుతున్న కార్యక్రమాల వివరాలను డిఐపిఆర్ఓ కెబిఎం సింగ్, డీపీఆర్ఓ ఐ. శ్రీనివాసరావు, డివిజనల్ పిఆర్ఓ జి.వి. రవికుమార్ మంత్రులకు వివరించారు.ఐటిడిఏ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌తో పాటు గిరిజన సంక్షేమ శాఖ, వీబీ జీ రామ్ జీ, వాటర్‌షెడ్ 2.0, వైద్య ఆరోగ్య, మత్స్య, పశుసంవర్ధక, ఉద్యానవన, వ్యవసాయ, సూక్ష్మ నీటిపారుదల, డీఆర్డీఏ, జీసీసీ తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి అచ్చెన్నాయుడు పరిశీలించారు.ఉచిత న్యాయ సేవలపై అవగాహనన్యాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌ను కూడా మంత్రులు సందర్శించారు. మండల న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ప్రజలకు అందుతున్న ఉచిత న్యాయ సేవలు, న్యాయ సహాయం, ప్రజలకు అందుబాటులో ఉన్న సేవల గురించి అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, ఎమ్మెల్యేలు బోనెల విజయచంద్ర, నిమ్మక జయకృష్ణ, జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి, ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని పరామర్శించిన సీఎం చంద్రబాబు



**అమరావతి:** కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ఇటీవల అస్వస్థతకు గురై చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ని సీఎం కలిశారు. తాడేపల్లిలోని బ్రహ్మం నివాసానికి వెళ్లి చంద్రబాబు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడొద్దని, టీడీపీ, తాను అండగా ఉంటామని బ్రహ్మం చౌదరికి, ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఆయన పూర్తిగా కోలుకునే వరకు పర్యవేక్షించాలని వైద్యులకు సూచించారు. అస్వస్థతకు గురయ్యారు. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు ఆయన్ని వెంటనే గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు నిర్ధారించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సహా పార్టీ నేతలంతా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బ్రహ్మం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును సీఎం ఆదేశించారు. మరోవైపు, పలువురు నేతలు ఆస్పత్రికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు. కాగా, చికిత్స అనంతరం తన నివాసానికి వచ్చిన బ్రహ్మం చౌదరిని సీఎం చంద్రబాబు నేడు పరామర్శించారు.

# హనీ ట్రాప్‌లో పడి దేశ రక్షణ సమాచారం లీక్- IAF వింగ్ కమాండర్ అరెస్టు



హనీ ట్రాప్‌లో చిక్కుకొని దేశ రక్షణ సమాచారాన్ని లీక్ చేశారనే ఆరోపణలపై ఒక ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) వింగ్? కమాండర్‌ను అరెస్టు చేసినట్లు వైమానిక దళ అధికారులు శనివారం తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లు ఆయనను 'వలపు వల'(హనీ ట్రాప్)లోకి లాక్కున్నారని పేర్కొన్నారు. సదరు అధికారిని తమ నిఘాలో ఉంచి, తర్వాత సంబంధిత విచారణ సంస్థలకు అప్పగించామని చెప్పారు. తాము తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యల వల్లే సదరు అధికారి పట్టుబడ్డారని తెలిపారు. అధికారిక రహస్యాల చట్టం (అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్) ప్రకారం, ఇలాంటి నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. దిల్లీ పోలీసుల ప్రకారం, రక్షణ రంగానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని లీక్ చేసినందుకు ఐఏఎఫ్? వింగ్? కమాండర్?ను అరెస్టు చేశారు. ప్రస్తుతం అతను జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. దేశ రక్షణకు సంబంధించిన రహస్య పత్రాలను, సమాచారాన్ని శత్రుదేశాలకు అందించారనే ఆరోపణలపై, సదరు అధికారిపై అఫీషియల్? సీక్రెట్స్? యాక్ట్? నిబంధనల ప్రకారం కేసు నమోదు చేశారు. ఎలా పట్టుబడ్డాడు? విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఐఏఎఫ్ అధికారి పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లు పన్నిన హనీ ట్రాప్‌లో పడ్డాడు. తన తోటి ఉద్యోగి మొబైల్ ఫోన్‌ను కంట్రోల్ చేసేందుకు, డేటాను తస్కరించే ఓ సాఫ్ట్‌వేర్‌ను అందులో ఇన్?స్టాల్ చేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ఐఏఎఫ ఇంటెలిజెన్స్ వింగ్, దిల్లీ పోలీసులకు ఇచ్చిన తర్వాతే సదరు అధికారిని అరెస్టు చేయడం జరిగింది. ఈ కేసుపై ప్రస్తుతం అన్నికోణాల్లో దర్యాప్తు జరుగుతోంది. ఇంతకు ముందు కూడా ఇాగే!

గతేడాది కూడా పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ కోసం గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలపై అల్వార్ ప్రాంతానికి చెందిన మంగత్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత, అతను అల్వార్‌లో ని కంటోన్మెంట్‌పై, సైనికుల కదలికలపై నిఘా పెట్టాడని రాజస్థాన్ పోలీసులు తెలిపారు. అతను పాకిస్థానీ హ్యాండ్లర్ అయిన 'ఇషా శర్మ' (నకిలీ పేరు) పన్నిన వలపువలలో చిక్కుకున్నాడని తెలిపారు. ఆ మహిళా పాక్ హ్యాండ్లర్? నిందితుడికి డబ్బు ఆశచూపి, నిఘా సమాచారాన్ని సేకరించే ప్రయత్నం చేసిందని చెప్పారు. మంగత్ సింగ్ అప్పటికి రెండేళ్లుగా సోషల్ మీడియా వేదికల ద్వారా పాక్ హ్యాండ్లర్లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఫొటోలు పెట్టొద్దు- రీల్స్ చేయొద్దుగతంలోనూ ఇలాంటి ఘటనలే వెలుగుచూశాయి. దీనితో 2023 ఆగస్టులో సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్న కేంద్ర పోలీసు బలగాలకు కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఆన్‌లైన్ ఫ్రెండ్?షిప్? జోలికి వెళ్లవద్దని, సోషల్ మీడియాలో వీడియోలు, రీల్స్ చేయొద్దని తమ సిబ్బందిని కేంద్ర పోలీసు బలగాలు హెచ్చరించాయి. వీటి వల్ల హనీట్రాప్?కు గురయ్యే ప్రమదం ఉందని తెలిపాయి. ముఖ్యంగా దేశరక్షణకు సంబంధించిన సున్నితమైన సమాచారం శత్రువులకు చేరుతుందని హెచ్చరించాయి. కొంత మంది సిబ్బంది యూనిఫామ్‌లోనే తమ వీడియోలను సోషల్‌మీడియాలో షేర్ చేస్తున్నట్లు, కేంద్ర నిఘా సంస్థలు చేపట్టిన పరిశీలనలో వెల్లడైంది. దాంతోపాటు సున్నితమైన ప్రదేశాల్లో దిగిన ఫొటోలను షేర్ చేయడం, ఆన్‌లైన్‌లో స్నేహితుల కోసం రిక్వెస్ట్‌లు పంపడం వంటి చర్యలను నిఘా సంస్థలు గుర్తించాయి. దీనితో కేంద్ర పారామిలిటరీ, పోలీసు బలగాలకు కేంద్ర నిఘా సంస్థలు లేఖ రాశాయి. దీంతో అప్రమత్తమైన పోలీసు బలగాలు తమ సిబ్బందికి కీలక ఆదేశాలు జారీ చేశాయి. యూనిఫామ్‌లో ఉన్న వీడియోలు, ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయవద్దని సూచించాయి. ఆన్‌లైన్‌లో గుర్తుతెలియని వ్యక్తులతో స్నేహం చేయొద్దని స్పష్టం చేశాయి. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే తీవ్రమైన క్రమశిక్షణా చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించాయి. సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ?బార్డర్? సెక్యూరిటీ ఫోర్స్?, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ సిబ్బందికి ఈ ఆదేశాలు అందాయి. అయినప్పటికీ పాక్ హ్యాండ్లర్లు హనీట్రాప్?లో కొందరు అధికారులు పడుతుండడం గమనార్హం.

## శిరోమణి అకాలీ దళ్ సంచలన నిర్ణయం.. డీలిమిటేషన్‌కు మద్దతు ప్రకటిస్తూ..




**ఢిల్లీ:** పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీని ఇటీవల కలిసిన శిరోమణి అకాలీ దళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కీలక ప్రకటన చేశారు. తమ పార్టీ డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించే నిష్పక్షపాత, న్యాయమైన నియోజకవర్గాల పునర్విభజన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అన్ని రాష్ట్రాల్లో సీట్లను ఏకరీతిగా 50 శాతం పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను సుఖ్‌బీర్ సింగ్ బాదల్ సమర్థించారు. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను తక్షణమే చేపట్టాలని శిరోమణి అకాలీ దళ్ అధ్యక్షుడు పేర్కొన్నారు. తమ పార్టీ సిక్కుల బోధనల నుంచి స్ఫూర్తి పొందిందని.. మహిళల గౌరవం, సమానత్వం, సమాన హక్కుల కోసం సిక్కు గురువులు పోరాడారని చెప్పారు. శిరోమణి గురుద్వారా పర్బంధక్ కమిటీ సభలో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఇప్పటికే తమ పార్టీ అందరికీ ఆదర్శంగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెడతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో ప్రధాని మోదీతో భేటీ అనంతరం డీలిమిటేషన్‌కు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ మద్దతు ప్రకటించడంతో రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కాగా, లోక్‌సభలో శిరోమణి అకాలీ దళ్ పార్టీకి ఒక స్థానం ఉంది.

# రష్యా ఆంక్షల బిల్లుకు అమెరికా సేనేట్ ఆమోదం.



**వాషింగ్టన్:** రష్యాపై ఆంక్షల బిల్లును శుక్రవారం అమెరికా సేనేట్ ఆమోదించింది. దీని వల్ల అమెరికా, చైనా లాంటి దేశాలకు భారీ టారిఫ్ ప్రమాదం పొంచి ఉన్నది. రష్యా వద్ద ఇంధనం, గ్యాస్ కొనుగోలు చేస్తున్న దేశాలపై సుమారు వంద శాతం వరకు అమెరికా టారిఫ్ విధించే అవకాశాలు ఉన్నాయి. రష్యా వద్ద ఆయిల్ కొనడం వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, దీని వల్ల ఆ దేశం ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించే అవకాశాలు ఉన్నట్లు అమెరికా భావిస్తున్నది. ఈ నేపథ్యంలో రష్యా మీద ఆధారపడే దేశాలకు షాక్ ఇవ్వాలని ట్రంప్ సర్కారు ఆలోచిస్తున్నది. దివంగత రిపబ్లికన్ సేనేటర్ లిండ్సే ఓ గ్రహమ్ పేరు మీద ఆ బిల్లను సేనేట్‌లో పాస్ చేశారు. 86-11 ఓట్ల తేడాతో ఆ బిల్లు ఓకే అయ్యింది. రష్యాపై ఆర్థిక వత్తిడి తేవాలన్న ఉద్దేశంతో ఈ బిల్లును రూపొందించారు. మాస్కోతో ఇంధన వాణిజ్యం నిర్వహిస్తున్న దేశాలను టార్గెట్ చేయాలని అమెరికా భావిస్తున్నది. ఈ బిల్లు ద్వారా అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. రష్యా దగ్గర ఆయిల్ కొనే దేశాలపై వంద శాతం టారిఫ్ విధించే అవకాశాలు ఉన్నాయి. ఇండియా, చైనాతో పాటు మొత్తం 5 కీలక దేశాలపై ఆ ప్రభావం పడనున్నది.

# సవాళ్లే అవకాశాలుగా మారుతాయి నేర్చుకునే వాడు గెలుస్తాడు



ప్రపంచం, సాంకేతికత వేగంగా మారుతున్నాయని, ఎవరైతే నిరంతరం నేర్చుకుంటారో వారే విజయం సాధిస్తారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. యువత నిత్య విద్యార్థుల్లాగా ఉంటూ, ఏదో ఒకటి తెలుసుకోవాలనే ఉత్సుకతను ఎల్లప్పుడూ సజీవంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం ఉన్నవారికి, అవే అవకాశాలుగా మారుతాయని పేర్కొన్నారు. భారత్ ప్రస్తుతం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తోందని, యువత కోసం కొత్త రంగాలు ఉద్భవిస్తున్నాయని చెప్పారు. దిల్లీ ఐఐటీ 57వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఐఐటీ దిల్లీలో ప్రారంభించిన కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాలకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పుడు సెమీకండక్టర్ల రంగంలో భారత్ సత్తాను కొందరు శంకించారని, అయితే ఇప్పుడు తొలి సెమీకండక్టర్ యూనిట్‌లో ఉత్పత్తి ప్రారంభమైందని గుర్తుచేశారు. ప్రపంచం అత్యంత వేగంగా మారుతున్న తరుణంలో మీరు ఈ ఇన్‌స్టిట్యూట్ నుంచి బయటకు అడుగుపెడుతున్నారు. నేడు ప్రపంచ వ్యూహాత్మక సమీకరణాలు చాలా వేగంగా మారుతున్నాయి. గ్లోబల్ పవర్ బ్యాలెన్స్ కూడా అనుక్షణం మారుతోంది. దీని వెనుక ఉన్న అతిపెద్ద శక్తి టెక్నాలజీ వేగం. రానున్న 20 నుంచి 30 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందని ఈరోజు ఎవరూ కచ్చితంగా చెప్పలేరు. కానీ , మార్పుల పర్వం వచ్చినప్పుడల్లా సవాళ్లు కూడా వస్తుంటాయి. అలాగే కొత్త అవకాశాలు కూడా పుట్టుకొస్తాయి. ప్రపంచం మారుతుంది, టెక్నాలజీ మారుతుంది, పరిశ్రమలు మారుతాయి, వృత్తులు కూడా మారుతాయి. కానీ వీటన్నింటి మధ్య నా మాట ఒకటి గుర్తుంచుకోండి. ఎవరైతే నిత్య విద్యార్థిగా ఉంటారో వారే గెలుస్తారు. జీవితంలో ఎప్పుడూ కుతూహలం కలిగి ఉండి, వికసిత్ భారత్ కోసం విద్యార్థులు తమవంతు పాత్ర పోషించాలి. కొత్త సవాళ్లకు కొత్త పరిష్కారాలను కనుగొనే ధైర్యం ఎవరికైతే ఉంటుందో, ఆ సవాళ్లే వారికి అవకాశాలుగా మారుతాయి.' "వికసిత్ భారత్' సాకారంలో యువతదే కీలక పాత్ర'వికసిత్ భారత్' సాకారం చేయడంలో యువత తీసుకునే నిర్ణయాలే కీలక పాత్ర పోషిస్తాయని మోదీ పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా పురోగమిస్తున్నందున ప్రపంచ వ్యూహాత్మక సమీకరణాలు, అధికార సమతుల్యత నిరంతరం మారుతున్నాయని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి ఆర్థిక, సాంకేతిక, పారిశ్రామిక స్వావలంబన అవసరమని పిలుపునిచ్చారు. ప్రతి తరానికి కొన్ని సవాళ్లు, జాతీయ బాధ్యతలు ఉంటాయని, విద్యార్థులు తమ జీవితంలో రానున్న 35 ఏళ్లలో తీసుకునే నిర్ణయాలు 'వికసిత్ భారత్' ప్రయాణాన్ని ప్రభావితం చేస్తాయని తెలిపారు. యువ శక్తి తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి ఎలా ఉపయోగపడుతుంది, దేశ అవసరాలను ఎలా తీరుస్తుందనే కోణంలో ఉండాలని సూచించారు.

# మహిళా రిజర్వేషన్లకు షరతులెందుకు రాహుల్




మహిళా రిజర్వేషన్ల అమలుపై అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ఇవ్వాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ఎంపీ రాహుల్ గాంధీ గట్టిగా స్పందించారు. మహిళలకు శాసనసభల్లో రిజర్వేషన్లు కల్పించే 2023 నాటి చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలును లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అయిన డీలిమిటేషన్‌తో ఎందుకు ముడిపెడుతున్నారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా ఈ విషయం తనకు మరింత బాగా తెలిసి ఉండాలని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. 2023లో పార్లమెంటు ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టానికి కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించే సమయంలో కాంగ్రెస్ తన వైఖరిని స్పష్టంగా వెల్లడించిందన్నారు. అయితే చట్టం ఆమోదమై దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు దాని అమలును డీలిమిటేషన్‌తో అనవసరంగా ముడిపెట్టాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. 2023 నాటి చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మహిళా శక్తి గురించి రాహుల్ గాంధీ మాట్లాడిన వీడియోను కాంగ్రెస్? ఎక్స్?లో విడుదల చేసింది. అందులో భారత మహిళల శక్తి బందీగా ఉండిపోయిందని, రాజకీయాలు, వ్యాపారాల్లోనే కాదు, సొంతింట్లో కూడా తమను తాము వ్యక్తపరచుకునే అవకాశం దొరకట్లేదని అన్నారు. కనీసం ఊహించుకునే స్వేచ్ఛ లేదని, వీధుల్లో సౌకర్యవంతంగా నడవలేకపోతున్నారని పేర్కొన్నారు. మహిళలు తమను తాము వ్యక్తపరచుకోలేని ఏ దేశమూ విజయం సాధించలేదని భావిస్తున్నట్లు చెప్పారు. మహిళల భాగస్వామ్యం లేకపోతే, వారి గళం వినిపించే అవకాశం రాకపోతే, మన దేశం అసంపూర్ణంగా, కుంటుపడిన స్థితిలోనే ఉంటుందని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చేయడమే తాను చేసే రాజకీయాల్లో కీలకమైన అంశమని అన్నారు. దీనిపై కిరణ్ రిజిజు స్పందిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. మహిళల విషయంలో రాహుల్ గాంధీ ఆలోచనా విధానంలో మార్పు కనిపిస్తోందని తెలిపారు. అదే స్ఫూర్తితో మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ షరతులు లేని మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ వ్యాఖ్యలకే రాహుల్ గాంధీ తాజాగా సమాధానమిచ్చారు. కాంగ్రెస్ ఇప్పటికే బిల్లుకు మద్దతు తెలిపిందని, కొత్తగా మద్దతు ప్రకటించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బదులుగా ఆమోదించిన చట్టాన్ని అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2023లో తీసుకొచ్చిన నారీ శక్తి వందన్ అధినియమ్ ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదన ఉంది. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. ఈ చట్టం పార్లమెంటులోని రెండు సభల్లోనూ ఆమోదం పొందింది. అయితే దాని అమలుకు సంబంధించిన తదుపరి ప్రక్రియ ముందుకు సాగలేదు. రాజ్యాంగ సవరణకు సంబంధించిన 131వ సవరణ బిల్లు లోక్‌సభలో అవసరమైన మూడింట మెజారిటీ సాధించలేక ఏప్రిల్ 17న వీగిపోయింది.

## శిరోమణి అకాలీ దళ్ సంచలన నిర్ణయం



**ఢిల్లీ:** పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీని ఇటీవల కలిసిన శిరోమణి అకాలీ దళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కీలక ప్రకటన చేశారు. తమ పార్టీ డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించే నిష్పక్షపాత, న్యాయమైన నియోజకవర్గాల పునర్విభజన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అన్ని రాష్ట్రాల్లో సీట్లను ఏకరీతిగా 50 శాతం పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను సుఖ్‌బీర్ సింగ్ బాదల్ సమర్థించారు. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను తక్షణమే చేపట్టాలని శిరోమణి అకాలీ దళ్ అధ్యక్షుడు పేర్కొన్నారు. తమ పార్టీ సిక్కుల బోధనల నుంచి స్ఫూర్తి పొందిందని.. మహిళల గౌరవం, సమానత్వం, సమాన హక్కుల కోసం సిక్కు గురువులు పోరాడారని చెప్పారు. శిరోమణి గురుద్వారా పర్బంధక్ కమిటీ సభలో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఇప్పటికే తమ పార్టీ అందరికీ ఆదర్శంగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెడతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో ప్రధాని మోదీతో భేటీ అనంతరం డీలిమిటేషన్‌కు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ మద్దతు ప్రకటించడంతో రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కాగా, లోక్‌సభలో శిరోమణి అకాలీ దళ్ పార్టీకి ఒక స్థానం ఉంది.

# తుంగభద్రకు పోటెత్తిన వరద



**బళ్లారి(బెంగళూరు):** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో తుంగభద్ర జలాశయానికి వరద పోటెత్తుతోంది. గత ఏడాదితో పోలిస్తే జలాశయానికి వస్తున్న ప్రవాహం దాదాపు రెట్టింపు కావడంతో ఆయకట్టు రైతుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. ఎగువున ఉన్న తుంగడ్యామ్ నుంచి సుమారు 26,980 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో తుంగభద్ర డ్యామ్‌లోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. టీబీ బోర్డు అధికారులు తెలిపిన వివరాల మేరకు గత 24 గంటల వ్యవదిలో డ్యామ్‌లోకి సగటున 47,559 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా, నీటిమట్టం క్రమంగా పెరుగుతూ 1622.55 అడుగులకు చేరుకుంది. గత ఏడాది ఆగస్టు 7 నాటకి జలాశయంలోకి కేవలం 2,54,033 క్యూసెక్కుల ప్రవాహం మాత్రమే ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య రెట్టింపు కావడం గమనార్హం. వరద ఉధృతి పెరిగినప్పటికీ మొత్తం నీటి నిల్వ పరంగా చూస్తే గత ఏడాదితో పోలిస్తే ఇంకా వెనకంజలోనే ఉన్నా డ్యామ్ పూర్తి స్థాయి సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 68.776 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. గత ఏడాది ఇదే రోజు 80.003 నీరు ఉండడం గమనార్హం.

# జార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళనలు.. సానుకూలంగా ప్రభుత్వ రెండో దఫా చర్చలు



**రాంచీ:** ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్ ఘటనలకు నిరసనగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు జార్ఖండ్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ఓసారి వారితో చర్చలు జరపగా.. తాజాగా శనివారం రెండో దఫా చర్చలు నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలు సహా పలు అంశాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. చర్చల అనంతరం మాట్లాడిన విద్యార్థులు.. ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. అయితే, తమ డిమాండ్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఎదురుచూస్తున్నట్లు నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థులు పేర్కొన్నారు. కాగా, జార్ఖండ్‌లో ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్ ఘటనలకు నిరసనగా విద్యార్థులు 15 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో నిరసన దీక్షలు, ధర్నాలు కొనసాగుతున్నాయి. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమి షన్ , జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహి ంచిన పలు పోటీ పరీక్షల్లో భారీగా అవకత వకలు జరిగాయని ఈ సందర్భంగా వారు ఆరోపిస్తున్నారు. 14వ జేపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష పేపర్లతో పాటు అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లు లీక్ కావడంపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నమోదైన పేపర్ లీక్ కేసులపై సీఐడీ విచారణ సక్రమంగా జరగడం లేదని, నామమాత్రంగానే దర్యాప్తు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా 14వ జేపీఎస్సీ కంబైన్డ్ ప్రిలిమినరీ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, గత ఏడేళ్లుగా జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ ద్వారా నిర్వహించిన అన్ని నియామక పరీక్షలపై సీబీఐ లేదా ఈడీ వంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. పరీక్షా విధానంలో మరింత పారదర్శకత తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అందుకు ఓఎంఆర్ షీట్లలో ఐదో ఆప్షన్‌గా అనే ఎంపికను చేర్చాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

ఆదివారం,
ఆగస్టు 09, 2026





# వామప్ మ్యాచ్‌లో పోరాడుతోన్న భారత్



శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సన్నాహకంగా జరుగుతున్న వామప్ మ్యాచ్‌లో భారత్ పోరాడుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 90 ఓవర్లలో 8 వికెట్లకు 357 పరుగులు చేసింది. దేవదత్ పడిక్కల్(164 బంతుల్లో 18 ఫోర్లతో 142 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రవీంద్ర జడేజా(117 బంతుల్లో 7 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. మానవ్ సుతార్(90 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 41), సరాన్ష్ జైన్(22), గుర్నూర్ బ్రార్(17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 36 నాటౌట్) విలువైన పరుగులు చేశారు.శ్రీలంక ఎలెవన్ బౌలర్లలో రమేష్ మెండీస్, అసంక మనోజ్ రెండేసి వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, కేశర నువాంత తలో వికెట్ తీసారు. భారత్ ఇంకా శ్రీలంక కంటే 6 పరుగుల వెనుకంజలో ఉంది. రెండో రోజు ఆటలో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే బిగ్ షాక్ తగిలింది. విశ్వ ఫెర్నాండో వేసిన తొలి ఓవర్ రెండో బంతికే యశస్వి జైస్వాల్(0).. దిలుమ్ సుదీర్‌కు క్యాచ్ ఇచ్చి సిల్వర్ డక్‌గా వెనుదిరిగాడు. వైడ్‌బాల్‌ను వెంటాడి మరీ మూల్యం చెల్లించుకున్నాడు. కెప్టెన్ కేఎల్ రాహుల్‌తో పాటు, దేవదత్ పడిక్కల్ ఆచితూచి ఆడి రెండో వికెట్‌కు 96 పరుగులు జోడించారు. హాఫ్ సెంచరీకి చేరువైన కేఎల్ రాహుల్(40)ను నువాంత క్లీన్ బౌల్డ్ చేశాడు.రవీంద్ర జడేజా సాయంతో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన దేవదత్ పడిక్కల్ 121 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఆ మరుసటి బంతికే రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. దాంతో క్రీజులోకి రిషభ్ పంత్ వచ్చాడు. కానీ అతను ఐదు బంతుల్లో 2 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ధ్రువ్ జురెల్ కూడా ఆ కాసేపటికే క్యాచ్ ఔటయ్యాడు. ఈ ఇద్దరినీ స్పిన్నర్ రమేష్ మెండీస్ పెవిలియన్ చేర్చాడు. దాంతో భారత్ 174 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో జడేజా, మానవ్ సుతార్ జట్టును ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఆరో వికెట్‌కు 76 పరుగులు జోడించారు. హాఫ్ సెంచరీ అనంతరం రవీంద్ర జడేజా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగ్గా.. కుల్దీప్ యాదవ్(1) గాయంతో తప్పుకున్నాడు. మహమ్మద్ సిరాజ్(1) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. సరాన్ష్ జైన్(22) పరుగుల తర్వాత రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగ్గా.. దేవదత్ పడిక్కల్ తిరిగిన బ్యాటింగ్‌కు వచ్చాడు. గుర్నూర్ బ్రార్‌తో కలిసి అతను రెండో రోజు ఆటను ముగించాడు.

# టీమిండియాకు గాయాల బెడద



శ్రీలంక పర్యటనలో ఉన్న టీమిండియాను గాయాల బెడద వేధిస్తోంది. ఇప్పటికే జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి గాయాలతో ఈ పర్యటనకు దూరం కాగా.. జాగా ఈ జాబితాలో సాయి సుదర్శన్ చేరాడు. కాలి బొటన వేలి గాయంతో ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. భారత్-ఏ తరఫున శ్రీలంక-ఏతో జరిగిన సిరీస్‌లో సాయి సుదర్శన్ కాలి వేలికి గాయమైంది. అయినా శ్రీలకంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సాయి సుదర్శన్‌ను ఎంపిక చేసిన సెలెక్టర్లు.. ఫిట్‌నెస్ నిరూపించుకుంటే సిరీస్‌లో కొనసాగుతాడని తెలిపారు. అయితే తాజాగా నిర్వహించిన వైద్య పరీక్షల్లో సాయి సుదర్శన్ గాయం తగ్గలేదని తేలింది. దాంతో అతను ఈ సిరీస్ మొత్తానికి దూరం కావాల్సి వచ్చింది. అయితే సాయి సుదర్శన్ దూరమవ్వడంపై బీసీసీఐ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఆ సమయంలోనే అతనికి రిప్లేస్‌మెంట్‌గా మరో ఆటగాడిని ఎంపిక చేయవచ్చు. సాయి సుదర్శన్ స్థానంలో తెలుగు తేజం షేక్ రషీద్‌ను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన షేక్ రషీద్‌కు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మెరుగైన రికార్డ్ ఉంది. ముఖ్యంగా టాపార్డర్ బ్యాటర్‌గా అతని రికార్డ్స్ మెరుగ్గా ఉన్నాయి. ఇప్పటి వరకు 29 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన షేక్ రషీద్ 46.64 సగటుతో 1959 పరుగులు చేశాడు. ఇందులో 5 శతకాలతో పాటు 10 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇటీవల శ్రీలంక-ఏ జరిగిన అనధికారిక టెస్ట్ సిరీస్‌లోనూ షేక్ రషీద్ మెరుగైన ప్రదర్శన కనబర్చాడు. మూడు ఇన్నింగ్స్‌ల్లో 63, 20, 45 పరుగులతో రాణించాడు. అయితే షేక్ రషీద్‌కు సర్ఫరాజ్ ఖాన్‌తో పోటీ నెలకొంది. అయితే ఐపీఎల్ తర్వాత సర్ఫరాజ్ ఖాన్ ఎలాంటి ప్రొఫెషనల్ క్రికెట్ ఆడలేదు. సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తే సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశం లభిస్తుంది. సెలెక్టర్లు సర్ఫరాజ్ ఖాన్‌తో పాటు షేక్ రషీద్ పేర్లను సాయి సుదర్శన్‌కు రిప్లేస్‌మెంట్‌గా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. రుతురాజ్ గైక్వాడ్ కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.



# ట్రావిస్ హెడ్‌కు అలన్ బోర్డర్ మెడల్

**• వరుసగా రెండో ఏడాది హెడ్ కైవసం**

ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్‌కు ప్రతిష్టాత్మక అవార్డ్ వరించింది. ఆస్ట్రేలియా అత్యున్నత పరుస్కారమైన అలన్ బోర్డర్ మెడల్‌ను వరుసగా రెండో ఏడాది కూడా ట్రావిస్ హెడ్ కైవసం చేసుకున్నాడు. బ్రిస్బేన్ వేదికగా జరిగిన క్రికెట్ ఆస్ట్రేలియా అవార్డుల కార్యక్రమంలో దిగ్గజ కెప్టెన్ అలన్ బోర్డర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ఈ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడు అందుకున్నాడు. దాంతో వరుసగా రెండో ఏడాది అలెన్ బోర్డర్ మెడల్ అందుకున్న ఐదో ఆసీస్ ప్లేయర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాళ్లు అయిన రికీ పాంటింగ్, మైఖేల్ క్లార్క్, డేవిడ్ వార్నర్, షేన్ వాట్సన్ సరసన చేరాడు.ఈ ప్రతిష్టాత్మక అవార్డు కోసం జరిగిన ఓటింగ్‌లో ట్రావిస్ హెడ్ కేవలం ఒక్క ఓటు తేడాతో గెలుపొందడం గమనార్హం. తన సహచర ఆటగాడు, ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాటర్ అలెక్స్ క్యారీ 152 ఓట్లతో రెండో స్థానంలో నిలిచి తృటిలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును కోల్పోయాడు. ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ 150 ఓట్లతో మూడో స్థానంలో నిలిచాడు. 2025 జనవరి 29 నుంచి 2026 జనవరి 8 వరకు ఉన్న ఓటింగ్ వ్యవధిలో ట్రావిస్ హెడ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు.గతేడాది ఆస్ట్రేలియా తరఫున మూడు ఫార్మాట్లలో 30 మ్యాచ్‌లు ఆడిన ట్రావిస్ హెడ్.. 1,437 పరుగులు సాధించి ఆసీస్ తరఫున టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. ముఖ్యంగా యాషెస్ సిరీస్‌లో మూడు సెంచరీలతో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇదే కార్యక్రమంలో షేన్ వాట్సన్ టెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా మిచెల్ స్టార్క్, వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా మిచెల్ మార్ష్, టీ20 ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా టిమ్ డేవిడ్ అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ట్రావిస్ హెడ్.. అలన్ బోర్డర్ సమక్షంలో వరుసగా రెండోసారి ఈ మెడల్ అందుకోవడం సంతోషంగా ఉందని చెప్పాడు. ఇది తనకు దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నాడు. అప్‌కమింగ్ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ, వన్డే ప్రపంచకప్‌లపైనే తన పూర్తి దృష్టి ఉందని స్పష్టం చేశాడు.

# లియోనల్ మెస్సీ హత్యకు కుట్ర..



ఇటీవల ముగిసిన ఫిఫా ప్రపంచకప్ 2026 సందర్భంగా అర్జెంటీనా స్టార్, ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సీ హ్యతకు కుట్ర జరిగినట్లు తెలుస్తోంది. ఈ అర్జెంటీనా దిగ్గజాన్ని లక్ష్యంగా చేసుకొని టెర్రర్ అటాక్ ప్లాన్ చేసినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొనడం తీవ్ర చర్చనీయాంశమైంది. లియోనెల్ మెస్సీని హత్య చేయాలని ఉగ్రమూకలు ప్రయత్నించాయని స్పానిష్ న్యూస్ పేపర్ కథనం ప్రచురించింది. ఇందుకు సంబంధించిన పక్కా సమాచారం అమెరికా పోలీసుల వద్ద ఉందని పేర్కొంది. అయితే ఈ ప్రయత్నాలను అమెరికా ఎఫ్‌బీఐ, అంతర్జాతీయ పోలీస్ సహకార విభాగం నేతృత్వంలోని సెక్యూరిటీ నెట్‌వర్క్ సమర్థవంతంగా ఎదుర్కొన్నాయని ఆ కథనంలో తెలిపింది. ఆత్మహుతి దాడితో మెస్సిని చంపాలని ఉగ్రమూకలు ప్రయత్నించాయని వెల్లడించింది. మెస్సి హ్యతకు సంబంధించి ఓ దుండగుడు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ పెట్టినట్లు కూడా ఆ కథనంలో పేర్కొన్నారు. 'నా శరీరానికి నాలుగు బాంబులు పెట్టుకొని మెస్సిని పేల్చేసేందుకు అట్లాంటా స్టేడియానికి వెళ్తున్నా'అని నిందితుడు పోస్ట్ పెట్టి తొలిగించినట్లు సమచారం. ఈ పోస్ట్‌తో అప్రమత్తమైన భద్రతా అధికారులు ఉన్నత స్థాయిలో సమీక్షించి కఠిన చర్యలు తీసుకున్నట్లు స్పానిష్ పత్రిక వెల్లడించింది. డాలస్ ఎయిర్ పోర్ట్‌కు వచ్చిన ఓ ఫోన్ కాల్‌ను కూడా అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. ఇంట్లో తయారు చేసిన బాంబులతోపాటు ఏఆర్-15 తుపాకీతో స్టేడియానికి వెళ్తున్నట్లు ఆ అనుమానితుడు పేర్కొన్నాడని ఆ కథనంలో రాసుకొచ్చారు. మెస్సితో పాటు ఇతర క్రీడాకారులు, పోలీస్ అధికారులను కూడా లక్ష్యంగా చేసుకున్నారని భద్రతా సిబ్బంది గుర్తించారు. లియోనెల్ మెస్సీతో పాటు క్రిస్టియానో రొనాల్డో కూడా వారి జాబితాలో ఉన్నట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. పోర్చుగల్ ఫుట్‌బాల్ టీమ్ బస ఎక్కడని ఆరా తీసినట్లు కూడా పోలీసుల దృష్టికి వచ్చింది. దాంతో అప్పటి నుంచి భద్రతపరంగా అధికారులు అప్రమత్తంగా ఉన్నట్లు తెలుస్తోంది. చివరికి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఫిఫా ప్రపంచకప్ ప్రశాంతంగా ముగియడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఫిఫా ప్రపంచకప్‌లో స్పెయిన్ విజేతగా నిలవగా.. అర్జెంటీనా రన్నరప్‌తో సరిపెట్టుకున్న సంగతి తెలిసిందే.



# సాయి సుదర్శన్ అవుట్

బెంగళూరు : శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు ముందు భారత్‌కు మరో ఎదురుదెబ్బ. టాప్ ఆర్డర్ బ్యాటర్ సాయి సుదర్శన్ గాయంతో టెస్టు సిరీస్‌కు దూరమయ్యాడు. భారత్-ఏ తరఫున శ్రీలంకలో రెండు సెంచరీలు సాధించిన సాయి సుదర్శన్ ఆ టూర్‌లో కాలు బొటనవేలు గాయానికి గురయ్యాడు. తొలి టెస్టుకు అందుబాటులో ఉంటాడని భావించిన సెలక్షన్ కమిటీ అతడిని జట్టులోకి తీసుకుంది. సాయి సుదర్శన్ ఆశించిన సమయంలో కోలుకోలేదు. దీంతో శ్రీలంకతో టెస్టు సిరీస్‌లో ఆడటం లేదని బీసీసీఐ తెలిపింది. సాయి సుదర్శన్ స్థానంలో మరో ఆటగాడిని ఎంపిక చేయాల్సి ఉంది.

# ఫైనల్‌కు అస్మిత చాలిహా

న్యూఢిల్లీ : కొరియా మాస్టర్స్ సూపర్ 300 టోర్నమెంట్‌లో అస్మిత చాలిహ ఫైనల్లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో సహచర షట్లర్ రక్షిత శ్రీ రామ్‌రాజ్‌పై 21-13, 16-21, 21-13తో అస్మిత చాలిహా మూడు గేముల మ్యాచ్‌లో విజయం సాధించింది. రెండో గేమ్‌లో ఓడిన అస్మిత నిర్ణయాత్మక గేమ్‌లో పుంజుకుంది. నేడు మహిళల సింగిల్స్



Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com